బొగ్గు ఉత్పత్తి రవాణా లక్ష్యాలను అధిగమించాలి

సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు

పనులను పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్

ఇల్లెందు రూరల్, మార్చి 1: బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఏరియాలోని జేకే 5 ఓసీ, కోయగూడెం, సీహెచ్‌పీలో ఏరియా జీఎం కృష్ణయ్యతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించేందుకు ఉద్యోగులు, అధికారులు మరింత కృషి చేయాలన్నారు. అధికారులు సైదులు, రాధాకృష్ణ, రామస్వామి, గోవిందరావు, కృష్ణమోహన్, పూర్ణచందర్, సౌరభ్‌సుమన్, రాందాస్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వామిత్రను అభినందించిన కలెక్టర్

విశ్వామిత్ర చౌహాన్‌ను అభినందిస్తున్న కలెక్టర్

చుంచుపల్లి, మార్చి 1 : వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్‌తో గత రెండు సంవత్సరాలుగా ప్రతి రోజు మొక్కలు నాటుతూ అతి చిన్న వయస్సులో మొక్కలు నాటుతున్న చిన్నారిగా ప్రపంచ రికార్డు నమోదు చేసుకున్న మూడ్ విశ్వామిత్ర చౌహాన్ కలెక్టర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విశ్వామిత్రను అభినందించారు. ప్రతి రోజు మొక్కలు నాటుతూ రికార్డు లోకి ఎక్కడం నిజంగా గర్వ కారణమన్నారు. మొక్కలు నాటుతూ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకోవడం శుభసూచికమన్నారు.

సెక్యూరిటీ గార్డును వేధించినవారిపై చర్యలు తీసుకోవాలి

ఇల్లెందు, మార్చి 1: మార్కెట్ యార్డ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఎం.సదానందంను వేధించినవారిపై చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ గార్డ్ యూనియన్(సీఐటీయూ)నాయకులు డీఎంవోకు వినతిపత్రం ఇచ్చారు. ఇల్లెందుకు చెందిన ఎం.సదానందం ఫిబ్రవరి 25న అధికారులు, తోటి ఉద్యోగుల వేధింపులు తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్యాహత్నం చేశాడు. కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సదానందాన్ని సెక్యూరిటీ గార్డు ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనియన్ స్పందిస్తూ సదానందంను వేధించినవారిపై చర్యలు తీసుకోవాలని డీఎంవోకు శనివారం వినతిపత్రం ఇచ్చారు.

విద్యుత్ లైన్‌మెన్లను నియమించాలి

పాల్వంచ రూరల్, మార్చి 1 : గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ లైన్‌మెన్లను నియమించాలని ఆయా గ్రామాల ప్రముఖులు విద్యుత్‌శాఖ అధికారులకు శనివారం వినతిపత్రం అందించారు. పాండురంగాపురం, జగన్నాధపురం గ్రామాల్లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో మాటిమాటికీ అంతరాయం కలుగుతున్నదని, మూడు నెలలుగా లైన్‌మెన్ లేనందున ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం

పాల్వంచ రూరల్, మార్చి 1 : ఉపాధిహామీ పనుల్లో జరిగిన ప్రతి విషయాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని అదనపు డీఆర్‌డీవో ఎన్.రవి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం 16వ ఉపాధిహామీ సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరం(ఇన్‌హౌస్) జరిగింది. ఉపాధిహామీ పనులను అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ రిజిస్టర్లు సక్రమంగా రాయని సిబ్బందిని మందలించి జరిమాన వేశారు. అవకతవకలు జరిగిన పనులకు సంబంధించి 122 షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

టీఎస్‌టీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

పాల్వంచ, మార్చి 1: పాల్వంచ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ సంఘం కార్యాలయంలో టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి భూక్యా మోహన్‌రాథోడ్, బాలకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో పాల్వంచ మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పాల్వంచ మండల అధ్యక్షుడిగా శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొర్ర బాబూరావు ఎన్నికయ్యారు.

కార్పొరేట్‌కు లాభం చేకూర్చేలా కేంద్ర బడ్జెట్

బూర్గంపహాడ్, మార్చి 1: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేలా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సారపాక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సదస్సులో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా మారిందని మండిపడ్డారు. మోడీ సర్కార్ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

మణుగూరు టౌన్, మార్చి 1: మున్సిపాలిటీలో కొన్ని నెలలుగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కనీసం మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదని బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సుందరయ్య నగర్, బాపనగుంట, శివలింగాపురం ఏరియాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కనీస అవసరాలకు కూడా కొరత ఏర్పడిందని, రానున్న రోజుల్లో వేసవిలో నీటి కొరత లేకుండా ట్యాంకర్‌తో సరఫరా చేయాలని, కట్టువాగులో సిల్ట్ తొలగించాలని విన్నవించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన వర్కింగ్ అధ్యక్షుడు బోశెట్టి రవి ప్రసాద్, బానోత్ రమేష్, మండల యువజన నాయకులు గుర్రం సృజన్, ఏసావ్, తాళ్లపల్లి నాగరాజు, శివశంకర్, జక్కం రంజిత్, మరోజు రమేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పాల్వంచ, మార్చి 1 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గత నెల 18వ తేదీ నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 చదరపు గజాల ఇంటిస్థలం, 5 లక్షల కట్టుబడికి, రూ.25 వేలు పెన్షన్, ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టి ప్రకటించిన హామీలు వెంటనే నెరవేర్చాలని శనివారం వారు డిమాండ్ చేశారు. పాల్వంచలోని పోస్టాఫీస్ పోస్టుబాక్స్‌లో పోస్టు కార్డులు వేసే కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు ఎండీ మంజూర్ ఆధ్వర్యంలో చేపట్టారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గుట్టుగా గుట్కా దందా..

సరిహద్దు జిల్లాల నుంచి తరలింపు

గోడౌన్లలో నిల్వచేస్తున్న వ్యాపారులు

గుట్టు చప్పుడు కాకుండా దుకాణాల్లో విక్రయాలు

గతంలో పట్టుబడిన గుట్కా ప్యాకెట్లు (ఫైల్)

కరకగూడెం, మార్చి 1: గుట్కా, పాన్‌మసాలల దందా నియోజకవర్గంతో పాటు మండలంలో జోరుగా సాగుతుంది. మండల కేంద్రాన్ని అడ్డాగా చేసుకుని యథేచ్ఛగా విక్రయాలు జరుతున్నాయి. వరంగల్ పట్టణం నుంచి నేరుగా ములుగు జిల్లా మీదుగా తాడ్వాయి నుంచి రంగాపురం గ్రామానికి రవాణా చేస్తూ అక్కడి నుంచి కరకగూడెం మండల కేంద్రంలోని కిరాణాషాపులకు చేరుతున్నాయి. మండల కేంద్రం నుంచి వ్యాపారులు గ్రామీణ ఆదివాసీ గూడేలకు సరఫరా చేస్తున్నారు. గుట్కా నిషేదం వ్యాపారుల పాలిట వరంగా మారింది. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంతో జోరుగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మండలంలో అంబర్, గుట్కా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

కరకగూడేనికి వస్తున్న తీరు

అంబర్, గుట్కా వరంగల్ జిల్లా కేంద్రం నుంచి నేరుగా ములుగు జిల్లా తాడ్వాయి మీదుగా మధ్య రంగాపురం గ్రామానికి లారీలు, బొలెరో వాహనంలో తీసుకువస్తున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లించిన వ్యాపారులకు ఆటోలు, ట్రాలీలు, ఇతర వాహనాల ద్వారా క్షణాల్లో సరుకును కరకగూడెం చుట్టుపక్కల గ్రామాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గుట్కా నిషేధం అమలు లేనప్పుడు గుట్కాకు రూపాయి, అంబర్‌కు రూ.3తో రోజుకు రూ.వందల్లో సంపాదించేవారు. ప్రభుత్వం నిషేధించిన తరువాత ఒక్క అంబర్‌కు రూ. 15, గుట్కాకు 10 రూపాయల చొప్పున దళారులు లక్షల్లో సంపాదిస్తున్నారు. ఇటీవల గుట్కాపై పోలీసుల తనిఖీలు నిలిచి పోయాయనే వాదనలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయాల్లో వాహనాల్లో గుట్కాలు తరలిస్తున్నా తనిఖీలు జరగడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమతున్నాయి.

మత్తు పదార్థాలపై తనిఖీలు చేపడతాం

గుట్కా, అంబర్, మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపడతాం. నిషేధిత గుట్కా అమ్మేవారిపై, దళారులపై చర్యలు చేపడతాం. మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రతిఏటా ప్రజలు క్యాన్సర్ వంటి రోగాల భారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

– సీఐ వెంకటేశ్వర్లు, ఏడూళ్లబయ్యారం

ఫిబ్రవరి ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు

ఇల్లెందు రూరల్, మార్చి 1: ఇల్లెందు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జీఎం కృష్ణయ్య వెల్లడించారు. శనివారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.12 లక్షల టన్నులకు 2.61 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 51 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 1.30 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.48 లక్షల టన్నులను రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 0.87 లక్షల టన్నులను రవాణా చేశామన్నారు. మొత్తం 2.66 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో 34 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. ఇల్లెందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 35.85 లక్షల టన్నులకు 39.42 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 110 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

రామవరం, మార్చి 1 : సింగరేణి కొత్తగూడెం ఏరియా 2024–25 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 11.39 లక్షల టన్నులకు 12.30 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 108 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు ఏరియా జీఎం శాలెంరాజు వెల్లడించారు. రోడ్డు, రైలు ద్వారా 12.82 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 2024–25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు 146.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందన్నారు.

సింగరేణి డైరెక్టర్‌కు సన్మానం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 1 : సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్)గా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ కార్యాలయంలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, వీవీ రావు, రమేష్ జైన్, కేవీ ప్రకాష్, శ్రీనివాస్, వెంకటస్వామి, బాలకృష్ణ, శంకర్, సమ్మయ్యపాల్గొన్నారు.

డైరెక్టర్‌ను కలిసిన జీఎం సెక్యూరిటీ

డైరెక్టర్ ఆపరేషన్స్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్‌వీ సూర్యనారాయణను జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛాలు ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండీ జాకీర్ హుస్సేన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న నాగలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి, మార్చి 1: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి బీ. నాగలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఉప కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్, ఎంఈవో ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అడవుల్లో కార్చిచ్చు..

తగలబడుతున్న గుట్టలు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 1: వేసవికాలం వచ్చిందంటే... అటవీ ప్రాంతంలో కార్చిచ్చు రగలడం సహజమైపోయింది. దీంతో అడవిలో విలువైన మొక్కలు.. చెట్లు కాలి బూడిద అవుతున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఒక దగ్గర అగ్నిప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు డివిజన్ ఫారెస్టు పరిధిలోని మామకన్ను అటవీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున మంటలు చెలరేగి గుట్టంతా తగలబడిపోతుంది.

డైరీ, క్యాలెండర్ అందజేత

పాల్వంచ, మార్చి 1 : టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ 5, 6, 7వ దశల అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్‌రావును కలిసి నూతన క్యాలెండర్, డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ అసిస్టెంట్ కమాండెంట్ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకెళ్లారు. కాలనీల్లో చోరీలను అరికట్టడం కోసం పెట్రోలింగ్ నిర్వహించాలని, కాలనీల్లో ఆకతాయిలు ఆగడాలు ఎక్కువయ్యాయని, గ్రౌండ్స్‌లో తిరుగుతూ మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వీటిపై నిఘా ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ నాయకులు, ఆర్టీజన్లు పాల్గొన్నారు.

తునికాకు సేకరణకు టెండర్లు నిర్వహించాలి

పాల్వంచ, మార్చి 1 : తునికాకు సేకరణ కోసం ప్రభుత్వం వెంటనే టెండర్లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ ముఖ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. పాల్వంచలోని గాంధీ నగర్‌లో ఉన్న ఇఫ్టూ కార్యాలయంలో నాయకుడు ముసలి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్డీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ తునికాకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. 50 ఆకుల కట్టకు రూ.5 చెల్లించాలని కోరారు. ఉమర్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రెడ్డి, రాఘవులు, నాగరాజు, సోమ వినోద్, సమ్మక్క, నాగమణి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 1: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

గోశాలకు, అన్నదానానికి వితరణ

భద్రాచలం, మార్చి 1: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కరీంనగర్ గంగాధర్ మండలం కొండయ్యపల్లికి చెందిన భక్తులు కిషన్, కల్పన దంపతులు గోశాలలో ఒక ఆవును ఏడాది పాటు దత్తత నిమిత్తం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. స్వామివారి అన్నదానానికి మరో రూ.1,00,116ను ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

మాట్లాడుతున్న కమిషనర్ సుజాత

పాల్వంచ, మార్చి 1 : వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ఆఫీసర్లు, వాటర్ సప్లై సిబ్బందితో కరకవాగు ఫిల్టర్ బెడ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. వేసవిలో నీటిఎద్దడి లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. వార్డుల్లో మంచినీటి పైప్‌లైన్లు పగిలిపోతే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తాగునీరు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

స్వల్పంగా పెరిగిన గెలల ధర

అశ్వారావుపేట, మార్చి 1: ఆయిల్ పాం గెలల ధర ఫిబ్రవరి నెలకు స్వల్పంగా పెరిగింది. జనవరి నెల టన్ను పామాయిల్ గెలల ధర రూ.20,487 ఉండగా ఫిబ్రవరి నెలకు రూ.384 పెరిగి రూ.20,871కి చేరింది. పెరిగిన ధర ఫిబ్రవరి నెలలో ఫ్యాక్టరీకి తరలించిన గెలలకు మాత్రమే వర్తిస్తుందని ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన

చంద్రుగొండ, మార్చి 1: మండల పరిషత్ కార్యాలయంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇంటిని శనివారం మండల హౌజింగ్ ఏఈ రాము, ఎంపీడీవో అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు తమ ఇంటి నమూనాను ఇక్కడకు వచ్చి పరిశీలించుకోవాలన్నారు. ఇందిరమ్మ మోడల్ ఇంటి నమూనను పరిశీలిస్తే లబ్ధిదారులకు ఉన్న అనుమానాలను నివృతి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

కనీస వేతన జీవో విడుదల చేయాలి

బూర్గంపహాడ్, మార్చి 1: కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేవీ.రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం ఫిమాకేం కంపెనీ కాంట్రాక్టు కార్మికుల సమావేశం గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగ్గా వారు మాట్లాడారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు తగ్గకుండా పై క్యాడర్లకు ఎక్కువగా నిర్ణయించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బర్ల వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలపై ఉన్న దుకాణాలు తొలగించాలి

టేకులపల్లి, మార్చి 1: మండల కేంద్రంలో డ్రైనేజీలపై ఉన్న దుకాణాలు తొలగించాలని సీఐ సురేష్ దుకాణాదారులకు సూచించారు. శనివారం సాయంత్రం మండల కేంద్రం బోడు రోడ్డు సెంటర్, పై సెంటర్లలో డ్రైనేజీలపై ఉన్న దుకాణాలను తొలగించాలని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా పలు నిబంధనలు పెడుతున్నట్లు తెలిపారు.

మట్టి ఆరోగ్యమే మన జీవన సౌభాగ్యం

అశ్వారావుపేట రూరల్, మార్చి 1: మట్టి ఆరోగ్యంగా ఉంటేనే మనుషులు ఆరోగ్యంగా ఉంటారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం రైతు వేదికలో ట్రైనింగ్ ఆన్ బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ (బీఆర్‌సీ) ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్‌పై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాబార్డు, జీవ, జీఐజడ్ సహకారంతో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛతీష్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులకు, బీఆర్‌సీ గ్రూపు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి బీఆర్‌సీ నిర్వహిస్తే ఉపాధి లభిస్తుందన్నారు. ఉషా, సతీష్‌కుమార్, ప్రాచీ పాటిల్, దీపక్, ఖాదర్‌వలీ, వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, చక్రపాణి, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి జారిపడి వ్యక్తి మృతి

టేకులపల్లి, మార్చి 1: ట్రాక్టర్‌పై నుంచి హఠాత్తుగా డ్రైవర్ జారిపడి మృతిచెందిన ఘటన మద్రాస్‌తండా గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. టేకులపల్లి సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మద్రాస్‌తండాకు చెందిన మూతి ముత్తేష్ (36) అదే తండాకు చెందిన బాదావత్ హతిరాం ట్రాక్టరుకు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం కోయగూడెం సమీపంలో మిర్చి తోటలో పని చేస్తున్న కూలీలను ట్రాక్టర్‌పై తీసుకొని సాయంత్రం 6.30గంటల సమయంలో ఇంటికి వస్తుండగా డ్రైవర్ ముత్తేష్ వాటర్ తాగుతూ హఠాత్తుగా ట్రాక్టర్ మీద నుంచి కింద పడగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపాడు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి..

అన్నపురెడ్డిపల్లి, మార్చి 1: చేపల వేటకు వెళ్లి సీతారామ ప్రాజెక్టు కాలువలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేష్ (30) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పలువురితో కలిసి గుంపెన సీతారామ ప్రాజెక్టు కాలువ వద్దకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. వల విసిరే క్రమంలో కాలువలో జారిపడి నీట మునిగాడు. తోటి వారు గమనించి ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

చర్ల, మార్చి 1: దండుపేట వద్ద గురువారం రాత్రి ఇసుక ట్రాక్టర్ ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాకు చెందిన కుంజం షన్ను అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన చెన్నును చికిత్స కోసం పోలీసులు భద్రాచలం ఏరియా అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్టు సీఐ రాజువర్మ చెప్పారు. దర్యాప్తు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

అశ్వారావుపేట, మార్చి 1: యువతి అదృశ్యంపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన ప్రమీలా రాణి ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆరా తీసినా లభ్యం కాకపోవడంతో ఆమె సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

పాల్వంచ రూరల్, మార్చి 1 : మండలంలోని జగన్నాధపురానికి చెందిన కుటుంబ సభ్యులు ముగ్గురిపై శనివారం వరకట్న వేధింపు కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగన్నాధపురానికి చెందిన మాలోతు దుర్గకు పినపాక మండలం టి.కొత్తగూడెంకు చెందిన ప్రసాద్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఏడాది పాప ఉంది. కొంతకాలంగా ప్రసాద్ భార్యను అనుమానిస్తూ, అధిక కట్నం కోసం వత్తిడి చేస్తున్నాడు. పెద్ద మనుషుల వద్ద పంచాయతీ జరిగినా అతడిలో మార్పు రాలేదు. దీంతో విరక్తి చెందిన దుర్గ వారంక్రితం పుట్టిల్లు జగన్నాధపురం వచ్చింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రసాద్, అత్తమామలు సత్యం, రమణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై పోక్సో కేసు నమోదు

అశ్వారావుపేట, మార్చి 1: ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్న మైనర్‌తో పాటు అతడికి సహకరించిన మరో ఇద్దరిపై శనివారం పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఒక ప్రాంతానికి చెందిన బాలుడు మండలానికి చెందిన 17 ఏళ్ళ బాలికను కొద్ది రోజులుగా ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వేధింపులకు గురి చేస్తున్న బాలుడితో పాటు సహకరించిన మరో ఇద్దరిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

నాటు సారా పట్టివేత

టేకులపల్లి, మార్చి 1: మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై గౌతం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 6 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. శనివారం మండలంలో బొమ్మనపల్లి, కొత్తతండ, మంగ్యాతండ, చంద్రుతండ, రాజుతండ, శంభునిగూడెం గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై గౌతం ఆధ్వర్యంలో దాడులు చేసి సారాను స్వాధీనం చేసుకొని పలువురిపై కేసులు నమోదు చేశారు. దాడుల్లో సిబ్బంది రామకృష్ణ, హబీబ్, గురవయ్య, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

చంద్రుగొండ, మార్చి 1: చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకొన్న ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మంగయ్యబంజర గ్రామానికి చెందిన నక్క అన్నమ్మ–రాంబాబు దంపతుల చిన్న కుమారుడు మనోహర్ (22) కుటుంబ సభ్యులతో కలిసి కూలీ పనులకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి ఇంటి బయట వసరాలో పడుకున్నాడు. తల్లిదండ్రులు శనివారం తెల్లవారురుఝామున లేచి చూడగా ఇంటి వెనుకాల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు ఎస్సై శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాల్వంచ మండలంలో వృద్ధుడు..

పాల్వంచ రూరల్, మార్చి 1 : జీవితంపై విరక్తి చెందిన వృద్ధుడు గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రంగాపురంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాలోతు సీతారాములు(69) వ్యవసాయ పనులు చేసుకుంటూ తన కుమారుడు భాస్కర్ వద్ద ఉంటున్నాడు. అప్పుడప్పుడు తనకు జీవితంపై విరక్తి కలుగుతున్నదని, చనిపోతానని కుమారుడికి చెప్పేవాడు. ఈ నేపథ్యంలో గత నెల 28న పొలానికి వెళ్లి గడ్డిమందు తాగాడు. సాయంత్రం గుర్తించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సీతారాములు శనివారం మృతిచెందాడు. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బూర్గంపహాడ్, మార్చి 1: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బూర్గంపహాడ్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బుడ్డగూడెం కిన్నెరసాని వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అందిన సమాచారం మేరకు ఎస్సై రాజేష్ పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అటవీశాఖ పార్కు ఏర్పాటు చేయాలి

అశ్వాపురం, మార్చి 1: మండల పరిధిలోని ప్రసిద్ధ తుమ్మల చెరువులో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటింగ్ ప్రదేశానికి సమీపంలో పర్యాటకుల విశ్రాంతి కోసం, చిన్నారులు ఆడుకోవడానికి అనువుగా అటవీశాఖ ఆధ్వర్యంలో పార్కు నిర్మాణం చేపట్టాలని ఫారెస్టు రేంజర్ ఎస్.రమేష్‌కు మండల ఆదివాసీ నాయకులు శనివారం విన్నవించారు.

ఎంఆర్‌పీఎస్ అమరవీరుల దినోత్సవం

టేకులపల్లి, మార్చి 1: మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో పోలేపొంగు లక్ష్మయ్య అధ్యక్షతన అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్ర పటాలకు నివాళి అర్పించారు. వెంకన్న, శంకర్, ప్రసాద్, శ్రీను, శ్రీకాంత్, సావిత్రి పాల్గొన్నారు.

చంద్రుగొండ, మార్చి 1: ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అని ఎంఆర్‌పీఎస్ నాయకులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. శనివారం చంద్రుగొండలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు.

ఉద్యోగికి ఘన సన్మానం

ఇల్లెందు రూరల్, మార్చి 1: ఇల్లెందు ఏరియా కేవోసీలో సింగరేణి ఏ గ్రేడ్ ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహించిన ఎస్.వి.ఎన్.రాజును అధికారులు, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం జేకే సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు హాజరై రాజు దంపతులను గజమాలతో సత్కరించారు. నల్లపూరి రమేష్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, పులి పూర్ణచందర్‌రావు, కోట సాంబయ్య, యాదగిరి, నాజీర్, జేవీ రావు, రంగనాథ్, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొత్తగూడెం అర్బన్, మార్చి 1 : కొత్తగూడెంలోని కూలీలైన్‌లో సరస్వతి శిశుమందిర్‌లో ఉన్న విద్యార్థులకు రూ.లక్ష దుస్తులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడ్రన్ ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న తాటిపల్లి సేవా ట్రస్టు సేవలను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి తాటిపల్లి రోహిత్, పిల్లి రాజేశ్వరరావు, నాగభూషణం, స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.